ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందుకు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 29TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 42 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 29 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 42 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

- 70 నిముషాల్లోనే ప్రయాణం
- చంద్రబాబు విజినరీ లీడర్
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

విశాఖపట్నం,ఏప్రిల్ 28 చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి

➤ 2వ పేజిలో..

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం


- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్,ఏప్రిల్28 ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా



మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్,ఏప్రిల్28 తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నా సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు

➤ మిగతా 2వ పేజిలో..

## ఇలాగైతే విమానాలను నడపలేం

- విమాన ఇంధన ధరలను అదుపు చేయండి
- వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్28 విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల

➤ మిగతా 2వ పేజిలో..



## శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

- రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మాదృష్టి
- ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదు
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్28 శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా

➤ మిగతా 2వ పేజిలో..

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

- అలాంటి పోలీస్ అధికారులను వదలం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

సంగారెడ్డి,ఏప్రిల్ 28 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్కత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి భేటీ

హైదరాబాద్,ఏప్రిల్28 కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి శ్రీహరి భేటీ సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన సాయం తదితర అంశాలను ప్రస్తావించారు. రాజేంద్ర నగర్ లోని జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో కేంద్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల, పశు సంవర్ధక శాఖ అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు. పశు సంవర్ధక, పాడి, మత్స్య శాఖల్లో తెలంగాణ అమలు చేస్తున్న పథకాలను కేంద్రమంత్రికి మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. కేంద్రం నుంచి తెలంగాణకు సహకారం ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను శాలువా, పూల బోకే, మెమోటెంతో ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్రానికి కేంద్రం నుంచి

➤ మిగతా 2వ పేజిలో..



## సింగరేణిని పదేళ్లలో దోచేశారు

- ఎటిఎంలా వాడుకుని వదిలేశారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తయించారు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి వివేక్

మంచిర్యాల,ఏప్రిల్28 గత పదేళ్లలో సింగరేణి సంస్థను కేవలం ఒక ఏటీఎంలా వాడుకున్నారే తప్ప, కార్మికుల శ్రేయస్సును పట్టించుకోలేదని బిఆర్ఎస్ పాలకులపై మంత్రి వివేక్

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

- ఉగ్రవాదానికి ఊతమిచ్చే దేశాలను తిప్పికొట్టాలి
- షాంఘై సహకార రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్28 ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్ర వాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు.ఉగ్రవాదం పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

➢ మొదటి పేజి తరువాయి

అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్ధభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

## ఇలాగైతే విమానాలను నడపలేం

➢ మొదటి పేజి తరువాయి

వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది. ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యుయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

➢ మొదటి పేజి తరువాయి

తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

➢ మొదటి పేజి తరువాయి

నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

విశాఖపట్నం,ఏప్రిల్ 28 చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి – హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోట్గి÷ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

## ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

➢ మొదటి పేజి తరువాయి

నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతేకేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు.

మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది. సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్–21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

## కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి భేటీ

➢ మొదటి పేజి తరువాయి

కావలసిన సహకారం, ఆక్వా కల్చర్, లైఫ్ సైన్సెస్ లో ఇన్సూరెన్స్, మోపెడ్ కేటాయింపుల్లో న్యాయం వంటి పలు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.గోదావరి, కృష్ణా నదుల మధ్య ఉన్న 46 వేల పెద్ద చెరువులు, 26 వేల చిన్న చెరువులు, 100 రిజర్వాయర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను తీసుకు రావడంలో విఫల మయింది.రాజేంద్ర నగర్ లో ఉన్న ఎన్ఎఫ్‌డిసిని తరలించమని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. తరలింపుపై వస్తున్న ప్రచారంపై కేంద్రమంతి రాజీవ్ రంజన్ దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకుపోయారు. దీనిని తరలించే ఆలోచన లేదని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు.

## సింగరేణిని పదేళ్లలో దోచేశారు

మండిపడ్డారు. కొత్త గనుల కేటాయింపులో బీఆర్ఎస్ వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణిని గాడిన పెడుతున్నామని.. నేరుగా వేలంలో పాల్గొని కొత్త బొగ్గు గనులను దక్కించు కుంటున్నామని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే కాకుండా, సింగరేణిని ఏటీఎంలా వాడుకున్నారని ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. రూ. 60 వేల కోట్ల అప్పుగా ఉన్న తెలంగాణను.. 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని వివేక్ విమర్శించారు. ఇందులో భాగంగానే రామకృష్ణ పూర్ ఓపెన్ కాస్ట్ ఫేజ్–2 మైన్ మంజూరైన విషయాన్ని గుర్తుచేశారు. నాడు సింగరేణికి రావాల్సిన 25 వేల కోట్ల బకాయిలపై నోరు మెదపని కార్మిక సంఘాలు.. నేడు నెలకు 10 కోట్లు ఖర్చు చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక అట్టర్ ఎ÷–లాప్ అని.. అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. గతంలో నడ్డా, అమిత్ షా వంటి వారు అవినీతి జరిగిందని ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

## లొంగిపోయిన మావోలకు పునరావాసం

### పర్యాటక శాఖలో గిరిదర్శక్ గైడ్లుగా శిక్షణ

హైదరాబాద్,ఏప్రిల్28 రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా కర్రెగుట్టలు, భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాల ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం.. వారిని గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

## కేజ్రీవాల్ బాటలో సిసోడియా

### హైకోర్టు విచారణకు హాజరుకాబోనంటూ లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్28 ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ రూట్లోనే ఆ పార్టీ నేత మనీష్ సిసోడియా వెళ్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో.. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వరణ కాంత శర్మ ముందు హాజరుకాబోనన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం జస్టిస్ స్వరణ కాంతకు లేఖ రాశారు. జస్టిస్ స్వరణ శర్మ కోర్టులో ఈ కేసు ముందు హాజరాకాబోనని కేజ్రీవాల్ సోమవారం ఓ లేఖ రాసిన విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ ఆయన హాజరుకాబోనన్నారు. అయితే అదే తరహాలో ఇవాళ సిసోడియా కూడా లేఖ రాశారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని సిసోడియా పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియపై తనకు నమ్మకం లేదన్నారు. ఇంకా ఆయన తన లేఖలో తీవ్ర విమర్శలు కూడా చేశారు. మీ పిల్లల భవిష్యత్తు తుషార్ మెహతా చేతుల్లో ఉందని సిసోడియా వ్యాఖ్యలు చేశారు. సిసోడియా చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థతో పాటు రాజకీయా విభాగాల్లోనే తీవ్ర చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి. తన కేసులో న్యాయవాదిని పెట్టుకోను అని, సత్యాగ్రహ బాటలో నడవనున్నట్లు సిసోడియా పేర్కొన్నారు.

## రిలయన్స్ ఫ్రాడ్ కేసులో ఇడి దూకుడు

### సుమారు 3034 కోట్ల ఆస్తుల అటాచ్

ముంబై,ఏప్రిల్28 రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సుమారు 3034 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపుకు చెందిన సుమారు 19,344 కోట్లు అటాచ్ చేశారు.అటాచ్ చేసిన ప్రాపర్టీల్లో ముంబైకి చెందిన ఉషా కిరణ్ బిల్డింగ్, ఖండాలాలోని ఫార్మ్‌హౌజ్, అహ్మదాబాద్‌లోని సనాంద్‌లో ఉన్న భూమి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్టక్చర్ సంస్థకు చెందిన 7.71 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేశారు. అనిల్ అంబానీకి చెందిన రైస్ ట్రస్ట్ ఆధీనంలో ఆ గ్రూపు ఉన్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన సిట్ బృందం రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కేసులను విచారిస్తున్నది. మనీల్యాండరింగ్‌తో పాటు నిధుల మళ్లింపు, బ్యాంక్ నిధుల దుర్వినియోగం కోణంలో కేసు విచారణ జరుగుతున్నది. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీబీఐ కేసులు నమోదు చేసింది. ఆ కేసులపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆర్‌కామ్‌తో పాటు ఆ గ్రూపు కంపెనీలు దేశీయ, విదేశీ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నది, ఆ మొత్తం విలువ సుమారు 40,185 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.

## త్వరలో ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్

ఐదో దశ సిస్టమ్స్ సరఫరాకు రష్యా అంగీకారం

న్యూఢిల్లీ,ఏప్రిల్28 రష్యాకు చెందిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ త్వరలో ఇండియాకు రానున్నాయి. ఇవి ఐదో దశ డిఫెన్స్ సిస్టమ్స్. ఇప్పటికే నాలుగోదశ ఎస్400 క్షిపణులు ఇండియాకు చేరాయి. వీటిని ఇండియా గతంలోనే ఉపయోగించింది కూడా. గత ఏడాది పాకిస్తాన్‌పై ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ దాడి సమయంలో భారత వాయుసేన.. ఎస్400 డిఫెన్స్ సిస్టమ్స్ ను ఉపయోగించింది. ఇప్పుడు ఎస్400 ఐదో దశలో ఇండియాకు అందించేందుకు రష్యా సిద్ధమైంది.వచ్చే నవంబర్ నెలలోనే ఇవి ఇండియాకు రానున్నట్లు సమాచారం. వచ్చే నెల మధ్యలో నాలుగో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థలు ఇండియన్ పోర్టుకు చేరుకుంటాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇండియా?రష్యాల మధ్య ఉన్న సైనిక సహకారం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్షిపణులు 400 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉన్నాయి. మరోవైపు కొత్తగా ఇంకో ఐదు ఎస్ 400 సిస్టమ్స్ కొనేందుకు కేంద్రం అంగీకరించింది. 400 కిలోమీటర్ల పరిధిలో భారత గగనతలంపైకి దూసుకొచ్చే క్షిపణుల్ని, విమానాల్ని ఇవి ధ్వంసం చేస్తాయి.

# పదేళ్లలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్





●కలకూడిమా గ్రామంలో

●బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28/ తల్లాడ (అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమ నేతగా, తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ప్రజలకు పదేళ్ల సుపరిపాలన అందించారని కలకూడిమా గ్రామం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు సోమవారం రాత్రి జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని కలకూడిమా గ్రామంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులుఅధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా రైతులకు వరి, మొక్కజొన్న కొనుగోలు లేకపోవడంతో వారు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. మాజీ జెడ్పిటిసి గిరిశాల ప్రమీల దాసు రావు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి మోహన్ రావు గోళ్ళ వెంకటేశ్వరరావు సూర్యదేవర రాజేష్ ఆదూరి శీను ఆదురి వెంకటేశ్వర్లు ఎస్ కె. హాసన్, గోళ్ళ ఐతంరాజు అనంతోజు కుటుంబరావు అనంతరాజు బ్రహ్మం కొత్తపల్లి పిచ్చయ్య కొత్తపల్లి వెంకటేశ్వరరావు గోళ్ళ నాగేశ్వరావు, ఆదురి కృష్ణ తాళ్లూరి నాగభూషణం బి.రామకృష్ణ, బండి.రాజారావు, సాదం నరసయ్య రాచబంటి రంగా, చింత నిప్పు భద్రయ్య, ఆదూరి వేణుగోపాల్, ఆదూరి కుటుంబరావు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

●టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం నియోజకవర్గం,సుజాతనగర్ మండలం,సింగభూపాలం గ్రామం నందు కాకటి ఫ్రాన్సీస్ -దేవకర్ణ దంపతుల కుమారుడు నరేష్ వెడ్స్ పూజ వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సింగభూపాలం సర్పంచ్ కిన్నెర వెంకన్న,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు సాంబయ్య, చెవుల శ్రీను , రాచబంటి నాగరాజు , సర్వయ్య, తిరుపతయ్య, అశోక్,బ్రహ్మం మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## 58వ డివిజన్‌లో బాల్య వివాహాలు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

●యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు కార్పొరేటర్ : దావూద్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ ఎప్రిల్.28/ అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా మంగళవారం 58వ డివిజన్ కార్పొరేటర్ ఎం.డి.దావూద్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ మరియు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ శారద , టీచర్లు కే శేషు కుమారి మరి జ్యోతి ఆయమ్మ రాములమ్మ, ఆశా వర్కర్లు లతా మరియు నాగలక్ష్మి , మహిళా సంఘాలతో కలిసి డివిజన్‌లోని మైనర్ బాలబాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం కార్పొరేటర్ దావూద్**

58వ డివిజన్ లో జరిగిన బాల్య వివాహాల నివారణ మరియు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ దావూద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమణి, 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు, 21 ఏళ్లలోపు మగపిల్లలకు పెళ్లి చేయడం నేరమణి, ఇలా చేస్తే తల్లిదండ్రులతో పాటు పెళ్లి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని, బాల్య వివాహం వల్ల ఆడపిల్లల చదువు, ఆరోగ్యం దెబ్బతింటుందనీ, యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ, మన పిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత , అనుమానం వస్తే వెంటనే 100కి డయల్ చేయాలని, ప్రతి ఆడపిల్ల, మగపిల్ల చదువుకోవాలనీ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదవాలనీ, పిలుపునిచ్చారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ శారద మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి మైనర్ బాలిక వివరాలు సేకరించి, వారి చదువు కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీచర్లు పిల్లల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## 2002--2025 డేటా సమన్వయంతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలి

●సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీరామ్ ప్రసాద్

●ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్

●పనుల సమీక్ష...




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

2002--2025 డేటా సమన్వయంతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితంగా పూర్తి చేయాలని హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ తెలిపారు.

హైదరాబాద్ సీఈఓ కార్యాలయం ఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 2002 నుండి 2025 వరకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల డేటా సమన్వయం పై మంగళవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు.లిఎస్‌డీసీ శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూలి 2002 నుండి 2025 వరకు ఉన్న రికార్డులను సమగ్రంగా సమన్వయం చేసి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితత్వంతో, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో డేటా నాణ్యతను నిర్ధారిస్తూ ఎటువంటి పొరపాట్లు లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన వివరాలను సకాలంలో అప్‌డేట్ చేస్తూ, పనుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ (ఐపిటి రైల్వేస్) ఖమ్మం, ఎం.ఏ. రాజు సూపరింటెండెంట్ (ఎలక్షన్స్), అన్సారీ, నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్స్), ఖమ్మం (112), పాలేర్ (113) అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాం), బిఎల్‌ఓ సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక: భరోసా కేంద్రంపై అవగాహన సదస్సు




చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 28(అక్షరం న్యూస్ )

సోమవారం రోజున మన గ్రామంలో మహిళలు మరియు బాలికల రక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న 'భరోసా' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో భరోసా టీం సభ్యులు పాల్గొని, ఆపదలో ఉన్న మహిళలకు, పిల్లలకు ఈ కేంద్రం ద్వారా అందే సేవలను వివరించారు. హింసకు గురైన వారికి తక్షణ సహాయం, న్యాయ సలహాలు మరియు కౌన్సెలింగ్ ఎలా పొందవచ్చో తెలియజేశారు.?లక్ష్యం: సురక్షితమైన సమాజం - మహిళా భద్రత,?నిర్వహణ,జిల్లా పోలీస్ కార్యాలయం, కరీంనగర్ జిల్లా.భరోసా కేంద్రం సేవలపై మహిళలకు అవగాహన?ప్రతినిధి, కరీంనగర్ జిల్లా:మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'భరోసా' కేంద్రం సేవలపై జిల్లా పోలీస్ యంత్రాంగం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భరోసా టీం సభ్యులు మహిళలతో సమావేశమయ్యారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న మహిళలకు ఒకే చోట వైద్యం, న్యాయ సహాయం, మరియు పోలీస్ సేవలు అందించడమే భరోసా కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వేధింపులకు గురైనా లేదా ఏదైనా ఆపద కలిగినా భయం వీడి భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారుఈ కార్యక్రమం లో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ కార్యదర్శి గంగజామున వార్డ్ సభ్యులు కొత్తూరి లావణ్య పల్లపు కుమార్ . ఇరుగురాల చంద్రయ్య భరోసా కోఆర్డినేటర్ జీ.సింధు సభ్యులు ఎమ్.తేజ లీగల్ సపోర్టర్ జె.కళ్యాణి, ఎస్.సౌమ్య ఏఎన్ఎమ్ . తిరుమల, గ్రామ ప్రజలు,ఎడవెల్లి రాజారామ్,బంధారపు మధు అఖిల్ అజయ్ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 28(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం చొప్పదండి నియోజకవర్గం లోని తెలంగాణ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ సాధించేంతవరకు ఉవ్వెత్తున ఉద్యమాన్ని కొనసాగించి, ఢిల్లీ మెడలు వంచి చావు దాకా పోయి తెలంగాణను తీసుకువచ్చిన వచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, నాయకులు కొత్త గంగారెడ్డి,ఇప్పనపల్లి సాంబయ్య, నాలుమాచు రామకృష్ణ, మాడూరి శ్రీనివాస్, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎండి అజ్జు, కొత్తూరి నరేష్, నరేష్ రావణ్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మన వేణు అశోక్, రోడ్డ రాజు, మంద నరసయ్య, శంకర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు మునిసిపల్ కమిషనర్ మనోహర్ కు వినపతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో 2001 నుండి తెలంగాణ ఉద్యమం నడిపినమాని తెలిపారు. ఉద్యమంలో నిరసన కార్యక్రమాలు, సకలజనుల సమ్మెలు, నిరాహర దీక్షలు, వంటావార్పులు, ధర్నాలు రాస్తారోకోలు, అన్ని కుల సంఘాలు, అన్ని ఉద్యోగ సంఘాల మద్దతులో ర్యాలీలు నిర్వహించామాని తెలిపారు. అన్ని సంఘాల మద్దతు తో చొప్పదండి పట్టణంలో ఉన్న చౌరస్తాను తెలంగాణ చౌరస్తాగా 2001 లో నామకరణం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కిలకంగా మారిన తెలంగాగణ చౌరస్తా లో రోడ్డు విస్తరణ పనులలో బాగంగా రోడ్డు మద్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, నాయకులు, ప్రజాసుఘాలు, ఉద్యోగ సంఘాలు ప్రజలు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొత్త సుమలత- గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ అజ్జు, నాయకులు నల్లమాచు రామకృష్ణ, లోక రాజేశ్వర్ రెడ్డి, సిపెల్లి గంగయ్య, మంద నరసయ్య, కొత్తూరు నరేష్, వడ్లకొండ శ్రీనివాస్, పెద్దెల్లి అనిల్, బైర కనకయ్య, నరేష్ రావణ్, సిలివేరి అశోక్, రాజు, కొండిల్ల శంకర్, పొన్నం గౌరయ్య, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చేనేత విగ్రహం రోడ్డు మధ్యలో ఏర్పాటుకు మున్సిపల్ పాలకవర్గం కి చొప్పదండి పట్టణ పద్మశాలి కులబాంధవులు వినతిపత్రం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 28(అక్షరం న్యూస్ )

పట్టణ, యువజన సంఘం అద్యక్షులు పచ్చునూరి తిరుపతి,అనుమల్ల సత్యం గార్ల అద్వర్యంలో చొప్పదండి పట్టణంలో డివైడర్ రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ప్రస్తుతం ఉన్న చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలోకి మార్చుటకు మున్సిపాలిటి చైర్మన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమండ్ల మానస-గంగయ్య,అన్ని వార్డుల కౌన్సిలర్స్ ను కలిశారు .ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు. మున్సిపాలిటి పాలకవర్గం సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని మున్సిపాలిటి పాలకవర్గం సభ్యులు చెప్పారు.ఇట్టి విషయంపై సంతృప్తికరంగ చొరవ తీసుకుంటున్న మున్సిపాలిటి పాలకవర్గం సభ్యులను పద్మశాలి సంఘం తరుపున కృతజ్ఞతలు తేలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో పట్టణ కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం పాలకవర్గ సభ్యులు, కుల బాందవులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ స్థాయి పోటీలకు ట్రాక్‌ను సిద్ధం చేయాలి..
- ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నం సాకారం
- దిశగా పనులు వేగవంతం..
- నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం..
- సర్దార్ పటేల్ స్టేడియంలో ట్రాక్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణంలో ఉన్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న 400 మీటర్ల అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సింథటిక్ ట్రాక్‌ను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలో క్రీడా వసతులను మెరుగు పరచడం ద్వారా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలని, దీని ద్వారా స్థానిక అథ్లెట్లకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నమైన సింథటిక్ ట్రాక్ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు.

అనంతరం మంత్రివర్యులు ఖమ్మం నగరం 18వ డివిజన్ లో పర్యటించి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శ్రీ రామ్ హిల్స్ లో కోటి 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ అధికారులు, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యలపై ఏడికి వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 28(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామంలో విద్యుత్ సమస్యలపై మంగళవారం. ఓదెల గ్రామానికి వచ్చిన కరెంటు ఏడి రవీందర్ కి వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ సతీష్ కనికిరెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఓదెల గ్రామంలో కొన్ని వార్డుల్లో ఉన్న సమస్యలను మరియు కరెంటు పోల్స్ షిఫ్ట మరియు అదనపు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన కరెంటు అందించేందుకు తోడ్పడాలని ఏడిని కోరినట్లు తెలిపారు దీనికి ఏడి రవీందర్ స్పందిస్తూ తప్పకుండా అన్ని సమస్యలు త్వరలోనే పూర్తి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని భరోసా కల్పించడం జరిగిందని అన్నారు అదేవిధంగా మే నెల రెండవ తేదీన పాలకవర్గం తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు కు హాజరు కావాలని గ్రామంలో ఉన్న. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి రవీందర్ ఏఈ నాయక్ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ తోపాటు బుద్ధ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## -సమస్యల పరిష్కారం కోసం మహిళలు ఉద్యమించాలి

-•సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం అర్బన్: మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మహిళలు చైతన్యవంతంతో ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్ లో జిల్లా మహిళా సమాఖ్య -సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు మహిళలకు ప్రత్యేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు వాటిని విస్మరించారన్నారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఆపడంలో పాలకులు పూర్తిగా -విఫలమయ్యారన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలన్నారు. మహిళా బిల్లు అమలులో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. మే 16న వైరాలో జరిగే రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి -నిర్మల, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొత్తగూడలో ఇంధన కష్టాలు: పోలీస్ బందోబస్తు మధ్య పెట్రోల్ విక్రయాలు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 29(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఇంధనం కోసం వాహనదారులు రెండు రోజులుగా ఎదురుచూశారు . ఈరోజు ట్యాంకర్ రావడంతో బంకు వద్ద బారులు తిరిన వాహనదానదరులు రద్దీ పెరగడంతో ఎస్ఐ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు మధ్య అమ్మకాలు సాగుతున్నాయి... టూ వీలర్లకు రూ. 200 పెట్రోల్, డీజిల్ వాహనాలకు 25 లీటర్ల చొప్పున మాత్రమే సరఫరా చేస్తున్నారు.?గ్రామాలకు వెళ్లడానికి ద్విచక్ర వాహనాలే ఆధారమైన ప్రజలు ఇంధనం కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, వాహనదారులు ఎవరూ అధైర్యపడొద్దని ఎస్ఐ తెలిపారు

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- అధికార ప్రతినిధి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:

వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం అన్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్.జీ-3, ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని, ఈ శిక్షణ శిబిరాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పేర్లను క్రీడల సమన్వయకర్త అంజయ్య, సెల్ నెంబర్ 9581318029 వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు.

## మెడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు సేకరించే భూమిలో రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎలాంటి పంటలు వేయరాదు

•ఆర్‌డీవో ప్రకటన... రైతులకు కీలక సూచనలు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:

రామగిరి మండలం మెడిపల్లి గ్రామ పరిధిలో ని ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరిస్తున్న భూమిలో రైతులు రాబోయే కరీబ్ సీజన్లో ఎలాంటి పంటలు వేయరాదని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కాశ బోయిన సురేష్ తెలిపారు.కేంద్ర భూసేకరణ చట్టం--2013తో పాటు తెలంగాణ సవరణ చట్టం--2016 ప్రకారం ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జి .వో .మ్స .నోబార్ .120 (రెవెన్యూ శాఖ) మేరకు భూమి యజమానులకు పారదర్శకంగా నష్టపరిహారం చెల్లించబడుతుందని వివరించారు.ఈ సందర్భంగా ఆర్‌డీవో రైతులకు ముఖ్య సూచనలు జారీ చేశారు. భూసేకరణకు గురయ్యే భూముల్లో రాబోయే ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేయకుండా ఉండాలని సూచించారు. ఒకవేళ సాగు చేస్తే, వాటికి ఎటువంటి అదనపు నష్టపరిహారం అందించబడదని స్పష్టం చేశారు.భూమి యజమానులు మరియు సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆర్‌డీవో కోరారు.

## అధిక వేడి తగిలేలా తేనెను ఉపయోగిస్తున్నారా..

తేనె ఆరోగ్యానికి మంచిదనే భావన చాలా మందిలో ఉంది. సహజమైన మధుర పదార్థంగా చక్కెరకు ప్రత్యామ్నాయంగా దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే తేనెను ఎలా ఉపయోగిస్తామన్నదే దాని ప్రయోజనాలను నిర్ణయిస్తుందని పోషకాహార నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తేనె సాధారణంగా సురక్షితమైన ఆహార పదార్థమే. శతాబ్దాలుగా దీన్ని ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. కానీ దీనిని వేడి చేసే విధానం, నిల్వ చేసే విధానం వంటి అంశాలు దాని పోషక విలువలపై ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు.

అధిక వేడికి గురికావద్దు..

తేనెను మోస్తరు ఉష్ణోగ్రత వద్ద వాడడం పెద్ద సమస్య కాదు. సాధారణ వంటకాలలో లేదా గోరువెచ్చని పదార్థాల్లో కలిపితే హానికరం కాదు. కానీ అధిక ఉష్ణోగ్రత వద్ద వేడి చేస్తే సమస్యలు మొదలవుతాయి. అధిక వేడి వల్ల తేనెలో ఉండే సహజ ఎంజైమ్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు క్రమంగా నశించిపోతాయి. సుమారు 40 డిగ్రీల సెల్సియస్‌కి పైగా ఉష్ణోగ్రతలకు తేనెను గురి చేస్తే థర్మల్ డీగ్రేడేషన్ అనే ప్రక్రియ ప్రారంభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంటే తేనె నిర్మాణం మారి, దాని గుణాత్మక విలువ తగ్గిపోతుంది. ఫలితంగా రుచి, వాసన, రంగు కూడా మారే అవకాశం ఉంటుంది.

సరిగ్గా ఉపయోగించాలి..

అందువల్ల తేనెను సరిగ్గా ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. తేనెను సరిగ్గా వాడడానికి కొన్ని సులభమైన సూచనలను కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. మరిగిన నీటిలో కాకుండా గోరువెచ్చని నీటిలో తేనె కలపడం మంచిది. వంట పూర్తయ్యాక ఆహారంపై తేనెను జోడించడం ఉత్తమం.

## కల్వచర్లలో ఐకెపి హమాలీలకు వేసవి ఆరోగ్య అవగాహన క్యాంపు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్లలోని పోచమ్మగుడి సమీప ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలు, రైతుల కోసం వేసవి ఆరోగ్య అవగాహన క్యాంపు నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ మరియు శ్రీ సత్యసాయి భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గోదావరిఖని చెందిన హోమియో వైద్య నిపుణులు డా. గుర్రం రమేష్ బాబు అందించిన హోమియోపతి చుక్కల మందును పంపిణీ చేయడంతో పాటు, హమాలీలకు ఉచితంగా మజ్జిగ అందించారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ సలహాదారు, భజన మండలి కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ---ఎండలో అవసరం లేకుండా తిరగకూడదని, రోజుకు 3--4 లీటర్ల నీరు తాగాలని, వీలైనంత వరకు నీడలోనే పని చేయాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తెల్లటి పలుచటి బట్టలు, టోపీ లేదా గొడుగు వాడాలని, ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు చేయడం మంచిదని తెలిపారు.తలనొప్పి, వాంతులు, కళ్ల తిరగడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. హమాలీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు, రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి నిర్వాహకురాలు రొడ్డ పద్మ, సిబ్బంది ఆసం రోజా, మైలగాని కవిత, సత్యసాయి సేవాదళ్ సభ్యులు రావికంటి లక్ష్మీనారాయణ, కొలిపాక సారయ్య, బీస్కుల శ్రీనివాస్, రాపెల్లి పోశాలు, సాదుల కనకయ్య, చెల్పూరి గట్టయ్యతో పాటు రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## కోమట్లగూడెం నేతకాని కాలనీ లో వాటర్ పైప్ లీక్ పట్టించుకోని అధికారులు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 29(అక్షరం న్యూస్ ) గంగారం మండలం లోని కోమట్లగూడెం నేతకానీ కాలనీలో గత 2 నెలలుగా వాటర్ పైప్ లీక్ అవుతుంది. నెల రోజుల క్రితం వాటర్ లీక్ అవుతున్న చోట గుంత తవ్వినారు., కానీ వాటర్ లీకేజీ కాకుండా చేయలేదు. దాని వల్ల వాటర్ రోడ్డు పై మొత్తం నీళ్ళతో బురదగా మారింది.

ఈ నిర్లక్ష్యనీకు కారకులు ఎవరు అలాగే వీది దీపాలు పెట్టిన రోజు

వెలుగు మరోరోజుచీకటి (గామ పంచాయతీ సిబ్బంది పై మండల అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని (గామస్తులు యువకులు కోరుతున్నారు

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన బెజ్జాల లింగయ్య కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు పరామర్శించారు. ఈ మేరకు 50 కిలోల బియ్యాన్ని అందచేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యుడు కోవూరు సురేష్, బోగే సతీష్,బెజ్జాల రాములు, బెజ్జాల రాజేందర్, బెజ్జాల ప్రేమ్ చంద్, ఆవుల సతీష్ లు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా వి.కోట జర్నలిస్టు హత్యపై జాతీయ మానవ హక్కుల కమిటీ ఆగ్రహం

- నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్
- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అవసరం
- జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:
చిత్తూరు జిల్లా వి. కోట మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనను ప్రజాస్వామ్యంపై, ముఖ్యంగా పత్రికా స్వేచ్ఛపై నేరుగా జరిగిన దాడిగా అభివర్ణిస్తూ ఘాటుగా ఖండించింది.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ నిజాలను నిర్భయంగా వెలికితీస్తున్న సందర్భంలో, వారిపై దాడులు, హత్యలు జరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఒడేటి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. వాకింగ్‌కు వెళ్లిన సమయంలో జగన్మోహన్ రెడ్డిని దుండగులు వెంటాడి, కత్తులు, వేటకొడవళ్లతో బహిరంగంగా హత్య చేయడం జర్నలిజంపై జరిగిన క్రూరమైన దాడిగా ఆయన పేర్కొన్నారు.నిజాలను వెలికితీసే జర్నలిస్టులను బెదిరించడం, హత్యలకు పాల్పడటం ఆటవిక చర్య. ఇలాంటి ఘటనలు కొనసాగితే, భవిష్యత్తులో జర్నలిస్టులు నిజాలు రాయడానికి వెనుకంజ వేయాల్సిన పరిస్థితి వస్తుంది" అనీ జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ హెచ్చరించారు.ఈ ఘటనలో పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని జాతీయమానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యదర్శిఓడేటి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, నాన్-బెయిలబుల్ కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరింది."జర్నలిజం అనేది ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం (ఫోర్త్ ఎస్టేట్). ఈ స్థంభం కూలిపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ మొత్తం దెబ్బతింటుంది. కాబట్టి జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వం మాత్రమే కాదు, సమాజం మొత్తం మీద ఉంది" అని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టులపై దాడులు ఆగకపోతే, నిజాలను వెలుగులోకి తీసుకురావాలనే ధైర్యం క్రమంగా తగ్గిపోతుందని, దీని ప్రభావం ప్రజాస్వామ్యంపై తీవ్రంగా పడుతుందని జాతీయ మానవ హక్కుల కమిటీ హెచ్చరించింది.

# రాజేష్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

- -తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ -
మందమర్రి పట్టణంలోని బస్టాండ్ ప్రాంతానికి చెందిన బండారి రాజేష్ గౌడ్ ఇటీవల వడదెబ్బ బారిన పడి అకాల మృతి చెందాడు. మంగళవారం వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయ భారపు కిరణ్, సామ్యూల్, శ్రీనివాస్, రాజేష్, క్రాంతి కుమార్ శ్రీనివాస్, అరుణ్, గంగాధర్ లు పాల్గొన్నారు.

# మాల సంఘం రామగుండం కార్పొరేషన్‌లో నూతన నియామకాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మాల సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో పలు కీలక పదవులకు నూతన నియామకాలు చేపట్టారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బైరిమల్ల దుర్గ ప్రసాద్‌ను నియమించగా, యువజన విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా కొండ సురేష్, సట్టు యుగేందర్ బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ సెక్రటరీలుగా పీక శ్రీకాంత్, పొనగంటి శశికాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గుమ్మడి పెద్దులు నియమితులయ్యారు.ఈ నియామక పత్రాలను స్థానిక చౌరస్తాలోని మాల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల సంఘం రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు దాసరి రామస్వామి, గౌరవ సలహాదారు పిట్టల వెంకటి, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి మాలెం మధు అందజేశారు.అనంతరం నూతనంగా నియమితులైన ప్రతినిధులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం నియమ నిబంధనలకు లోబడి జాతి అభివృద్ధి, ఐక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకాలకు సహకరించిన సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూకల మొండి, బక్కి కిషన్, కడమండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ టి పి సి. సోలార్ ప్లాంట్ వద్ద "140వ.మేడే" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఐఎఫ్టియు ప్రచురించిన ఈ వాల్ పోస్టర్లను టవర్స్ వద్ద ప్రదర్శించారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ కార్మిక సంఘం కార్యదర్శి చిలుక శంకర్‌లి మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 8.గంటల పని దినం కై కార్మికులు నిరసనలు,ఆందోళనలు చేపట్టారు. పెట్టుబడిదారీ వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు. అనేకమంది నాయకులను ఉరితీసారని కేసులు పెట్టారని తీవ్ర అణచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ అన్నారు.

# శవంతోనే నిరీక్షణ స్వచ్ఛత కోసం గ్రామస్థుల తపన

- అడవిని తలపించిన ఆకెనపల్లి శ్మశానవాటిక - నిర్లక్ష్యానికి నిదర్శనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అనేక మండలాలు గ్రామాల్లో స్మశాన వాటిక ల పరిస్థితి దుర్భరంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ఈ స్మశాన వాటికలు ఎప్పుడో గాని అవసరం రాకపోవడంతో పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడిచే ఈ స్మశాన వాటికలు ఎప్పటికప్పుడు తుప్పలు పొదలు తొలగిస్తూ శుభ్రంగా చేసుకోవాల్సిన అవసరం ఉండగా ఎవరు పట్టించుకోవడం లేదు.



# బ్యాటరీల దొంగతనం కేసును చేధించిన పోలీసులు

- ముగ్గురు నిందితుల అరెస్ట్ రిమాండ్.
- మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ -:
సింగరేణి ఏరియా స్టోర్ లో జరిగిన బ్యాటరీలు దొంగతనం కేసులో పట్టణ పోలీసులు నిందితులను పట్టుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మందమర్రి సీఐ పర్స రమేష్ వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 25న సాయంత్రం 4 గంటల సమయంలో సింగరేణి ఏరియా స్టోర్స్ లో బ్యాటరీలు దొంగతనం జరిగినట్లు సింగరేణి అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో మందమర్రి ఎస్సై గోపతి నరేష్ తన సిబ్బందితో నార్లాపూర్ గ్రామం దగ్గర హైవే పైన వెహికల్ చెకింగ్ చేయుచుండగా ఒక ఆటో పోలీసులను చూసి అనుమానస్పదంగా వెనుకకు తిప్పుకొని పారిపోతూ ఉండగా పోలీసులు వాళ్లని అడ్డుకొని విచారించడం జరిగిందన్నారు. ఆటోలో 25 బ్యాటరీలు దొరికాయని ఇవి ఎక్కడివి అని ప్రశ్నించగా దాంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులైన ధన కుంట్ల మునియప్ప, గాజుల శివప్రసాద్ అను వ్యక్తులు సింగరేణి ఏరియా స్టోర్స్ లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. నేరస్తులను పట్టుకున్న మందమర్రి ఎస్ఐ గోపతి నరేష్ ను, సిబ్బంది రాకేష్, మహేష్, కృష్ణ, శ్రీనివాస్ లను అభినందించారు.

# కరాటేలో గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థుల గిన్నిస్ వరల్డ్ రికార్డు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీలలో గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ కి చెందిన గుడ్ మార్నింగ్
స్కూల్ విద్యార్థులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ స్కూల్ పి ఈ టి. పసునూటి చందు మాట్లాడుతూ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహించిన ఈ పోటీలలో సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థులు, మాస్టర్స్ పాల్గొని, కాటా విభాగం లో ఏకాదటిగా 40 సార్లు కాటా చేయటం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినట్లు అయన తెలిపారు.. స్కూల్ నుండి సీనియర్స్, జూనియర్స్, విద్యార్థులు రజినీకాంత్ భవాని, వాసికర్,శ్రీ హర్షిత్, నేత్ర, శ్రీ వికసిని,స్మితేష్, శ్రీ హరిషిని, భార్గవ రామ, అశ్విత్ రెడ్డి, శైలందర్, దీపిక దుర్గ, సాత్విక్, శ్రీనందన్, శ్రీ సిద్విక్, అధ్య, శాన్వి శ్రీ, అక్షిత,రికార్డ్ సాధించినట్టు స్కూల్ కరస్పండెంట్ ఆదర్శ సమ్మరావు, ప్రిన్సిపాల్, సమ్మిరెడ్డి, డైరెక్టర్ తిరుపతి రెడ్డి, మరియు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# లిగిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకున్న కరాటే మాస్టర్ చందులి

- 20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శనతో అరుదైన ఘనత
- ప్రపంచ వేదికపై మెరిసిన స్థానిక కరాటే మాస్టర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఫైవ్‌ఇంక్లైన్ ఏరియాకు చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ పసునూటి చందు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. ఈనెల 26న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కటా ప్రోగ్రాంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొనగా, చందు కేవలం 20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శన చేసి వరల్డ్ రికార్డ్ సాధించి గిన్నిస్ బుక్ లో తన పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ..చిన్నప్పటినుండి కరాటే పై ఆసక్తి, నిరంతరం సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని, క్రమశిక్షణ, పట్టుదల, గురువుల మార్గదర్శకత ఉంటే ఎవరైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. కాగా చందు ఈ ఘనత సాధించడంపట్ల ఎస్ఎఫ్కెఐ ఇండియా చీఫ్ రచ్చ శ్రీను బాబు, పెద్దపల్లి జిల్లా కరాటే దూ అసోసియేషన్ మాస్టర్లు పసునూటి శంకర్, తగరపు శంకర్, కరాటే శ్రీనివాస్, ఒడ్డెపల్లి సురేష్, మంథని నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఆర్జీ.1 ఏరియా ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో రేపు సింగరేణి ఉచిత వైద్య శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా.1 పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి.1 జి.యం డి.లలిత్ కుమార్ గారి సూచన మేరకు రేపు ఏప్రిల్ 29 న (బుధవారం) మల్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి యం రవీందర్ రెడ్డి ఒక ప్రకనలో తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేయనున్నారు. ఇట్టి మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులకు ఎండాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన నిర్వహించబడునని ఇట్టి దానిని గ్రామస్తులందరు సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## రామగుండం రైల్వే సమస్యలపై డివిజనల్ సమావేశంలో గళమెత్తిన అనుమాస శ్రీనివాస్





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సికింద్రాబాద్ డివిజినల్ రైల్వే సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రామగుండంక చెందిన రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ రామగుండం రైల్వే స్టేషన్ పరిధిలో నెలకొన్న పలు ముఖ్య సమస్యలను ప్రస్తావించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా వెల్లడిస్తూ, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను కోరారు.ప్రధానంగా కుందనపల్లి ప్రాంతంలో ఉన్న ఎల్‌సీ గేట్ నంబర్ 49 మరియు ఎల్‌సీ గేట్ నంబర్ 51 వద్ద తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ గేట్లు మూసివేసే సమయాల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సేవలకు కూడా అంతరాయం కలుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో శాశ్వత పరిష్కారంగా అండర్ బ్రిడ్జల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెద్దంపేట్, మల్యాలపల్లి, బద్రిపల్లి ప్రాంతాల్లో కూడా రైల్వే క్రాసింగ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సూచిస్తూ, ఈ ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జలు ఏర్పాటు చేయాల్సిన అత్యవసరతను వివరించారు. ప్రజల రాకపోకలకు భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు ఈ నిర్మాణాలు కీలకమని అన్నారు.సమావేశంలో పాల్గొన్న రైల్వే అధికారులు ఈ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం కీలకంగా మారుతుందని భావిస్తున్నారు.

## జనగణన పై ఎన్యూమనేటర్ లకు, సూపర్వైజర్ లకు ఎన్టిపిసి లో శిక్షణ కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో జనగణన నమోదు ప్రక్రియపై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ, మిలీనియం హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మాస్టర్ ట్రైనర్లు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు జనగణన విధానంపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణలో అధికారులు ప్రాక్టికల్ విధానాలతో పాటు ఆన్‌లైన్ డేటా నమోదు పద్ధతులను వివరిస్తున్నట్లు తహశీల్దార్ తూము రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జనగణన పరిపాలన సౌలభ్యానికి కీలకమని అన్నారు. 2021లో నిర్వహించాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడిందని... ఈ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో జనగణన నిర్వహణకు సంబంధించి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క అంతర్గాం మండలంలోనే యాభైకి పైగా అధికారులు జనగణనలో పాల్గొని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను అధికారులకు అందించాలని ఆయన సూచించారు.

## దారి మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజాసేవకు అంకితం - ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న దారి మైసమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ నిర్మాణం సాఫీగా పూర్తై ప్రజలకు ఆధ్యాత్మిక శ్రేయస్సు కలగాలని వారు ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. రామగుండం ప్రాంతం సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఏబీసీ రెడ్డి మారెల్లి రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో వీధులన్నీ విశాలంగా ఉంచుకోవాలి... మేయర్ స్వామి





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వీధులు విశాలంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. వార్డు సందర్శన లో భాగంగా మంగళ వారం 47 వ డివిజన్ మార్కండేయ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ఆక్రమించి ఇంటి ముందు గద్దెలు , మెట్లు నిర్మించడం , చెట్ల కొమ్మలతో , పిచ్చి చెట్లతో దారి మూసుకుపోయేలా చేయడం వలన ప్రమాదాలు జరుతున్నాయని అన్నారు. . ఎం ఎల్ఎ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా డ్రైనేజ్ పూడిక తీత , పిచ్చి చెట్ల తొలగింపు వంటి స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా ఎం ఎల్ ఎ కోట్లాది రూపాయలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు . సుమారు రూ 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్న తరుణంలో మిగిలిపోయిన ప్రాంతాల్లో కూడా రోడ్లు , యు జి డి వేయడంతో పాటు స్థానికుల కోరిక మేరకు హనుమాన్ గుడి వీధిలో కల్వర్ట్ కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ప్రయత్నానికి తమ వంతుగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. కాగా మేయర్ ఆదేశాల ప్రకారం జి సి బి యంత్రాలతో మార్కండేయ కాలనీ మేజర్ నాలాలో పూడిక తొలగించే పనులు చేపట్టారు . నాలా ప్రక్కన ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయించారు. ఇండ్ల ముందు స్థలం ఆక్రమించి నిర్మించిన గద్దెలు తొలగించారు. రోడ్డు మీదకు వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేశారు , గోడల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లను , పొదలను తొలగించి వీధులు విశాలంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు . ఈ సందర్భంగా స్థానికులు నోటు పుస్తకాలు అందించి మేయర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వడ్లూరి రవి, నగర పాలక సంస్థ ఇ ఇ. పి వి. రామన్, టి పి ఎస్ నవీన్ , డి ఇ ఇ అఫ్తాబ్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ ఏఎచ్ టి యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు





- **ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా లింగ సమానత్వం, బాల్యవివాహాల నిర్మూలన,సైబర్ భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం కమిషనరేట్ (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ఎస్.ఐ. శైలజ ఆధ్వర్యంలో నేడు నాలుగు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలు లిలిసెంట్ క్లేర్స్ హై స్కూల్ (ఎన్‌టీపీసీ), శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ (గోదావరిఖని), కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల (సీసీసీ, నస్పూర్), మరియు ఏకలవ్య ఆశ్రమం -- సేవా భారతీ (మంచిర్యాల)లిలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్.ఐ. శైలజ విద్యార్థులకు లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల భద్రత, పితృస్వామ్య భావజాలం , మహిళలపై ద్వేషం , లింగ వివక్ష , జెండర్ బైయాస్, హింస,సైబర్ నేరాలు మరియు సైబర్ బులీయింగ్ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.

అదేవిధంగా షీ టీమ్స్ కార్యకలాపాలు, మహిళలు మరియు పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు --- డయల్ 100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమాల ద్వారా యువతలో భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)ఖమ్మం జిల్లా కేంద్రం లోని జిల్లా కోర్టు నందు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ని నూతన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.





## తెలంగాణ రైతు సంఘం పోరాటంతో మండలంలో ఊపందుకున్న ధాన్యం కొనుగోలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

గత పది రోజులుగా మండల వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించారు. దీని ఫలితంగా ప్రభుత్వం మంగళవారం నుండి అన్ని గ్రామాల్లో కొనుగోళ్లలో ప్రారంభించింది అని రైతు సంఘం తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణపు కృష్ణయ్య నల్లమోతు మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నిర్ణయాలను సంఘటితంగా పోరాడి మన హక్కులను కాపాడుకునే విధంగా రైతులు ముందుకు వచ్చి ఇదే విధమైన పోరాటాలు చేసి విజయాలను సాధించుకోవాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని వారు మరోసారి గుర్తు చేశారు రానున్న రోజుల్లో రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా మరిన్ని పోరాటాలు చేసేందుకు తెలంగాణ రైతు సంఘం ఎప్పుడు రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తమతో కలిసి వచ్చిన రైతు సంఘం నాయకులకు రైతులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశానికి హాజరైన తెలగవారం సర్పంచ్ భూక్యా కాళోజీ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28/ తల్లాడ ( అక్షరం న్యూస్)

మంగళవారం తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఏపూరి నాగరాజు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న తెలగవరం గ్రామ సర్పంచ్ భూక్య కాళోజీ ఉప సర్పంచ్ నరసింహారావు గ్రామ నాయకులు తూము నరసింహారావు తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ .ఏపూరి వెంకటరామారావు, గాంధీ, బాబు తదితరులు పాల్గొన్నారు సర్పంచ్ కాళోజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళను సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ సహకారంతో సకాలంలో పూర్తిచేసి గృహప్రవేశం చేయటం ఎంతో ఆనందనియమని మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైస్ మిల్లుల టాక్స్ రూ.1.33 లక్ష రూపాయలు చెల్లింపు

- •రాయపూడి వెంకటేశును అభినందించిన..
- •20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుకు చెందిన లయన్ రాయపూడి వెంకటేష్ కు చెందిన రైస్ మిల్లులపై 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను మంగళవారం ఉదయం 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు కు టాక్స్ 1. 33 ,288 రూపాయలను మున్సిపల్ పన్నులను చెల్లించారు. సమయానికి ఉన్న చెల్లించినందుకు వైరా మున్సిపాలిటీ తరఫున 20 అవార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు వార్డు ప్రజల తరఫున అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్వాయగూడెం శివార్లలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి

- •10 మంది అరెస్ట్,09 మంది పరారీ
- •రూ.42460/- నగదు స్వాధీనం...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని గుర్వాయగూడెం శివార్లలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు చంద్రుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని గ్వాయగూడెం అటవీ ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకోగా,09 మంది పారిపోయినట్లు ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.ఈ దాడిలో రూ.42460/- ల రూపాయ నగదుతో పాటు 09 సెల్ఫోన్లను,07 బైకులను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.చంద్రుగొండ పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసారు.

# ఇందిరా మహిళ డెయిరీ విజయవంతం చేసేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి



- • జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- •ఇందిరా మహిళా డెయిరీపై అదనపు కలెక్టర్
- •డాక్టర్ పి.శ్రీజతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూలి ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు.ఎంఎన్ఆర్ఈజీఏ (చీ=జు+ూ) నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారుబీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ూణవీ)తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం., సంబంధిత మండల ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి

- • జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..
- •3200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా..
- •80కి పైగా కంపెనీల భాగస్వామ్యంతో
- •భారీ ఉపాధి వేదిక..
- •జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సంబంధిత అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు.జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు.యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని,ూ= కోడ్ ద్వారా కంపెనీల వివరాలు,



ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు.ూూఖ ద్వారా 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డివైఎస్ఓ సునీల్,ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత..

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యథావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ రైతు ప్రభుత్వం

• టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

సుజాతనగర్ మండలంలో మంగళవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతే రాజు అని, రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, మాజీ సొసైటీ చైర్మన్ మండే హనుమంత్ రావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## అంకంపాలెంలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో

• 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపిన..
• ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాల దమ్మపేట మండలం అంకంపాలెంలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు అన్నారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో డిగ్రీ చదివిన బాలికలు అత్యుత్తమ గ్రేడులతో పాసై వివిధ యూనివర్సిటీలలో సీట్లు సంపాదించి చదువుకుంటున్నారని అన్నారు. ఈ కళాశాలలో బి ఏ (హెచ్ ఈ పి), బి ఎస్ సి (బి జెడ్ సి, ఎంపీసీఎస్), బీకాం (జనరల్), బీకాం (సి ఎ) కోర్సులు కలవని ఆయన అన్నారు. ఈ కళాశాలలో చేరే విద్యార్థినులకు అందించే సౌకర్యాలు, పూర్తి ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత భోజనము మరియు వసతిగృహము, స్మార్ట్ బోర్డ్ ఒ విశాలమైన డిజిటల్ తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, ఎన్ సీ సీఒ ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్, పీహెచ్డీ, నీట్, సెట్ అర్హత మరియు అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన, ఎంప్లోయబిలిటీ ఒ పీజీ ఎంట్రెన్స్ కు ఫ్రీ కోచింగ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ లు, యూనిఫామ్స్, ట్రాలీ బ్యాగ్, మరియు 12 రకాల ఉచిత సౌకర్యాలు, ప్రతి విద్యార్థి ఆరోగ్య విషయాలపై వెల్నెస్ సెంటర్ ద్వారా వ్యక్తిగత శ్రద్ధ, సువిశాల క్రీడా ప్రాంగణం ఒ క్రీడలపై ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థినిలు తప్పనిసరిగా ఈ కళాశాలలో అడ్మిషన్లు పొంది అత్యుత్తమ ర్యాంకులతో పాసై దేశంలోని పేరుగాంచిన యూనివర్సిటీలలో సీట్లు సంపాదించి చదువుకోవాలని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు 9704274212, 8790586772 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు

• కృత్రిమ కొరతను సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు..
• పెట్రోల్, డీజిల్ నిల్వలపై జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు ..
• ఎస్పీ రోహిత్ రాజు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు.కొంతమంది అధిక ధరలకు విక్రయించాలనే దురుద్దేశ్యంతో కృత్రిమ కొరతను సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని,వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సంయమనం పాటించాలని కోరారు.ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో గానీ,ఇతర ప్రదేశాల్లో గానీ ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా,అధిక ధరలకు విక్రయించినా,వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.పెట్రోల్,డీజిల్ లేదనే వదంతులు నమ్మి ఇండ్లలో పెట్రోల్,డీజిల్ నిల్వలు చేసుకోవద్దని,అవసరమైన మేరకే మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

• పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజలు ఆందోళన చెందవద్దు..
• పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)



పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని, ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఆయిల్ కంపెనీలు

• కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రజల ఇబ్బందులు..
• మరోసారి ప్రజలపై ఆయిల్ భారం మోపనున్న కేంద్ర ప్రభుత్వం...
• భారీగా పెరగనున్న పెట్రోల్ డీజిల్ ధరలు..
• వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28/ వైరా ( అక్షరం న్యూస్)

డీజిల్ పెట్రోల్ కొరతలను కావాలనే ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని బెంగాల్ ఎన్నికల తర్వాత భారీగా పెట్రోల్ డీజిల్ ధరను పెంచనున్నారని అందులో భాగంగా ఈ ఆయిల్ కొరత సృష్టిస్తున్నారని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రజలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలో నిలబడ వలసిన పరిస్థితి ఏర్పడిందని, ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తూ నరేంద్ర మోడీ కార్పొరేట్ కంపెనీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పెట్రోల్ డీజిల్ దొరకా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కార్పొరేట్ జపం మాని ప్రజల కష్టాలు తీర్చాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై ఆయిల్ కొరతపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడుతుందని ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజల ఇబ్బందులు తొలగించాలని కట్ల సంతోష్ తెలిపారు.

## మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

• 57 సంస్థలతో 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యం
• జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి టౌన్ / ఏప్రిల్ 28 / అక్షరం న్యూస్

జిల్లాలోని నిరుద్యోగ యువత కలలను సాకారం చేస్తూ, వారి ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం భారీ ఉపాధి మేళాకు శ్రీకారం చుట్టింది. జిల్లా పరిపాలన యంత్రాంగం, తెలంగాణ నైపుణ్య విజ్ఞాన సంస్థ మరియు డీట్ సంయుక్త ఆధ్వర్యంలో మే 6న జిల్లా కేంద్రంలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 57 ప్రముఖ బహుళజాతి మరియు స్వదేశీ సంస్థలు పాల్గొంటున్నాయి. టెలికాం, కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్, బిపిఓ, సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో మొత్తం 1799 ఖాళీలను ఈ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎంబీఏ చదివిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తమ వెంట విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రెజ్యూమ్‌లతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు ముందుగా డీట్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా యువతను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది,వారికి గౌరవప్రదమైన ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ మేళాను కూడా యువత పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు

## రైతు సంక్షేమంతోనే ఆర్థికవ్యవస్థ బలోపేతం

• రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి
• కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి
• మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుల ఖాతాల్లోకే నగదు జమ కావాలి
• మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే : కూనంనేనీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఎప్రిల్ 28/ అక్షరం న్యూస్ సుజాతనగర్ : రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. వ్యవసాయాధారిత ప్రాంతమైన మన జిల్లాలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు నష్టపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించిందని తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం ఉండకూడదని ఆయన హెచ్చరించారు. తూకంలో తేడాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని, ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన ప్రతి పైసాను ఇప్పించే బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

•వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి.
• జిల్లా కలెక్టర్: ప్రతీక్ జైన్

సంగారెడ్డిజిల్లా /నారాయణఖేడ్ /ఏప్రిల్ 28/అక్షరం న్యూస్ :ప్రభుత్వ ఆసుపత్రుల కు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వై ద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయ ణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వ హణవిధానాన్నిసమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించా రు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రులలో రోగులకు అందు తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం



తప్పకుండాజరుగుతున్నాయా అనే విష యాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించా లని, అవసరమైన మందులు అందుబాటు లో ఉండే విధంగా చూసుకోవాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు . ఓఆర్ ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసరమందులు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి కలెక్టర్ కుతెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెం ట్స్ , ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్ లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నె ల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అం దించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాల న్నారు.ముఖ్యంగాసాధారణ ప్రసవాల సం ఖ్య పెరిగేలా వైద్యులుకృషి చేయాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉ మాహారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యం అందక గేదె మృతి

**•ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వినతి**

సంగారెడ్డి జిల్లా /మనూర్ /ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ :మనూర్ మండలం అతి



మ్యాల్ గ్రామంలో సకాలంలో వైద్యం అంద క గేదె మృతి చెందింన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు గ్రామస్తు లు తెలిపిన వివరాల ప్రకారం,మనూర్ మండలం అతిమ్యాల్ గ్రామానికి చెందిన కోటరి గొర్ల లక్ష్మయ్య గత సంవత్సరం గేదె కొనుగోలు చేసి తన జీవనోపాధిగా కొనసా గిస్తున్నారు. గత రెండు రోజులుగా గేదె నెమరువేయకపోవడంతో ఆందోళన చెందిన లక్ష్మయ్య వెంటనే వెటర్నరీ డాక్టర్‌ను సంప్రదించాడు.డాక్టర్ చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించి చివరకు గేదె మరణించింది. ఈ ఘటనతో లక్ష్మయ్య తీవ్ర ఆర్థిక నష్టాన్ని భరించలేక , కుటుంబం దుఃఖంలో మునిగిపోయింది.ప్రభుత్వం స్పందించి ఇ లాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్థిక నష్టం జరిగిన రైతుకూ తక్షణమే ప్ర భుత్వం నుండి సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ డాక్టర్ అందుబాట్లో లేకపోవడం వల్లనే ఇంత ఘోరం.గ్రామాలలో పశు వైద్యశాలను లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసు కుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్య క్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పశువుల ఆసుపత్రి మంజూరు చేసి డాక్టర్ ఎల్లవేళల ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## పేదల కలల సాకారం చేసిన ఇందిరమ్మ ఇల్లు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 28/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో పేదల కలల సాకారం చేసిన ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మో హన్ ప్రేరణతో అరికెలకిష్టన్న గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల సాయిలు ఎల్లారెడ్డి మం డల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కురుమ సా యిబాబా హాజరై గృహ యజమానిని ఆశీ ర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఎంపీడీవో తహెరా బేగం, ఎంపీఓ ప్రకాష్, సూపరింటెండెంట్ , మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్ , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా , యూత్ టౌన్ అధ్యక్షులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఘన స్వాగతం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 28/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని ఆ ల్మాజిపూర్ గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి దగ్గర బంధువు అయినకాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవల బారాస లో చేరిన మాజీ మంత్రి సీ నియర్ నాయకుడు జీవన్ రెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామానికి చెందిన తన బంధువైన సుభాష్ రెడ్డి ఇం టిలో జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు.బారాస పార్టీలోచేరితొలిసారిమా జీ శాసనసభ్యుడు సురేందర్ తో కలిసి మొ దటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా బారాస నాయకులు ఆదిమూలం సతీ ష్ కుమార్ జలంధర్ రెడ్డి ఏగుల నర్సింహు లు సర్పంచ్ గంగారెడ్డి కృష్ణారెడ్డి తదిత రు లు ఆయనకు శాలువాలు కప్పి పుష్పగు చ్ఛాలు అందించి ఆహ్వానం పలికారు.

# వేగంగా పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్య..



**• ఆహారంలో మార్పులు చేసుకోవడం అవసరం..**

ఫ్యాటీ లివర్ అంటే లివర్ కణాల్లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోవడం. ఇది భారత్‌లో వేగంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యల్లో ఒకటి. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయకపోవడం, మద్యపానం వంటి వాటిని ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్యను సరైన సమయంలో నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. అయితే సరైన ఆహారం, జీవనశైలి మార్పులతో ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గడానికి సహాయపడే ఉత్తమ ఆహారాలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సమస్య తగ్గడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### లివర్ ఎంజైమ్‌లు తగ్గేందుకు..

రోజుకు మూడు కప్పులు బ్లాక్ కాఫీ చక్కెర లేకుండా తాగడం వల్ల లివర్ ఎంజైమ్ స్థాయిలు తగ్గుతాయి. లివర్ ఎంజైమ్ స్థాయిలను తగ్గించడంలో కాఫీ సహాయపడుతుంది. అలాగే లివర్ వాపు, ఫైబ్రోసిస్, సిరోసిస్ ప్రమాదాన్ని కూడా కాఫీ తగ్గిస్తుంది. కాఫీలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ లివర్ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. బ్లూబెర్రీ, రాస్ప్‌బెర్రీ, స్ట్రాబెర్రీ వంటి పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు.

### లివర్‌లో కొవ్వు తగ్గాలంటే..

అలాగే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు , పాలీఫినాల్స్ ఉంటాయి. ఇది లివర్‌లో కొవ్వు తగ్గించడంలో, మెటాబాలిజం మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అదే విధంగా బాదం, అక్రోట్, పిస్తా వంటి నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ వీటిని తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా మెటాబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫ్యాటీ లివర్ ప్రమాదం కూడా తగ్గుతుంది.

### ఆకుకూరలు, కూరగాయలు..

ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో ఆకుకూరలు, కూరగాయలు కూడా ఎంతో సహాయపడతాయి. ఆకుకూరలు లివర్‌లో కొవ్వు పేరుకుపోవడాన్ని, వాపులను తగ్గిస్తాయి. పాలకూర, కేల్, బ్రోకలీ, క్యాబేజీ, కాలిఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య తగ్గడంతో పాటు కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్, నెమ్మదిగా జీర్ణమయ్యే కార్బొహైడ్రేట్స్‌కు మంచి మూలం. ఫైబర్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి గట్ మైక్రోబయోమ్‌ను (మంచి బ్యాక్టీరియా) బలోపేతం చేస్తుంది. ఇది ఫ్యాటీ లివర్ నియంత్రణకు ఉపయోగపడుతుంది. వీటితో పాటు బీట్‌రూట్ ను తీసుకోవడం ద్వారా కూడా ఈ సమస్య నుండి సులభంగా బయటపడవచ్చు. బీట్‌రూట్‌లో ఫైబర్, నైట్రేట్స్, బెటలైన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి లివర్ పనితీరును మెరుగుపరచడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విధంగా చిన్న చిన్న ఆహారపు మార్పులు రోజువారీ జీవనశైలిలో చేర్చుకుంటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించుకోవచ్చు.

# చర్మం యవ్వనంగా ఉండాలని వీటిని తీసుకుంటున్నారా.. అయితే జాగ్రత్త..



ఇటీవలి కాలంలో కొల్లాజెన్ సప్లిమెంట్లు చాలా ప్రాచుర్యం పొందాయని చెప్పవచ్చు. మెరిసే చర్మం, బలమైన జుట్టు, గోర్లు, కీళ్ల ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ కొల్లాజెన్ పౌడర్లు, డ్రింక్స్ లేదా క్యాప్సూల్స్ వాడే ముందు వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ అనే ప్రోటీన్ ను శరీరం సహజంగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం, ఎముకలు, టెండన్స్, కార్టిలేజ్ నిర్మాణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకునే ముందు కొన్ని ప్రమాదాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మెరైన్ కొల్లాజెన్ (చేపల నుండి పొందేది) తరచుగా చేపల వాసన లేదా రుచి కలిగి ఉంటుంది. ఇది చాలా మందికి ఇష్టం లేకపోవచ్చు. అలాగే కొందరికి అలర్జీ రియాక్షన్లు కూడా కలగవచ్చు.

### జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం..

వయస్సు పెరిగే కొద్దీ సహజ కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల ముడతలు, కీళ్ల నొప్పి, చర్మం వదులుగా అవ్వడం జరుగుతుంది. అందుకే చాలా మంది కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగించడం ద్వారా కొన్ని సమస్యలు కూడా కలుగుతాయని వారు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకున్న తర్వాత కొందరికి కడుపు ఉబ్బరం, కడుపు నిండుగా అనిపించడం, హార్ట్‌బర్న్, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఇవి సాధారణంగా తేలికపాటి సమస్యలే అయినప్పటికీ అసౌకర్యంగా ఉంటాయి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపించవచ్చు. కొల్లాజెన్ ఉత్పత్తులు కొందరిలో అలర్జీలను కూడా కలిగిస్తాయి. కొల్లాజెన్ సప్లిమెంట్లు సాధారణంగా జంతు ఉత్పత్తుల నుంచి తయారు అవుతాయి. ముఖ్యంగా చేపలు లేదా షెల్‌ఫిష్ నుంచి తీసే మెరైన్ కొల్లాజెన్ వలన సీఫుడ్ అలర్జీ ఉన్నవారికి ప్రమాదం ఉంటుందని చెప్పవచ్చు. వీటిని ఉపయోగించడం వల్ల దురద, చర్మంపై దద్దుర్లు, గొంతులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

### ప్రోటీన్ మోతాదు పెరిగే ప్రమాదం..

అలాగే తయారీ విధానం, ముడి పదార్థాన్ని బట్టి కొల్లాజెన్ సప్లిమెంట్లలో కొద్దిగా భారీ లోహాలు ఉండే అవకాశం ఉంది. మంచి బ్రాండ్లు భద్రతా ప్రమాణాలు పాటించినప్పటికీ, నాసిరకం ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అదే విధంగా కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల రోజువారీ ప్రోటీన్ మోతాదు పెరుగుతుంది. ఇది అందరికీ మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారికి లేదా ఇప్పటికే ఎక్కువ ప్రోటీన్ తీసుకుంటున్నవారికి ఇది ఒత్తిడిని కలిగించవచ్చు. ఇక చర్మం మెరుగుపడటం లేదా కీళ్ల ఆరోగ్యం కోసం కొల్లాజెన్ ఉపయోగపడుతుందని చెప్పినా, దీనికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు మిశ్రమంగా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులకు మాత్రమే స్వల్ప ప్రయోజనం కనిపించవచ్చు. ఇది వృద్ధాప్యానికి పూర్తిస్థాయి పరిష్కారం కాదని వైద్యులు సూచిస్తున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. కేవలం సప్లిమెంట్స్ పైనే ఆధారపడకుండా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే మార్గాలను కూడా వారు తెలియజేస్తున్నారు.

### ఈ ఆహారాలను తీసుకోవాలి..

విటమిన్ సి ఎక్కువగా ఉన్న నిమ్మకాయలు, బెర్రీలు, బెల్ పెప్పర్లు వంటి ఆహారాలను తీసుకోవాలి. గుడ్లు, చేపలు, పప్పులు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. వీటితో పాటు ఎక్కువగా సూర్యకిరణాలు చర్మంపై పడకుండా చర్మాన్ని రక్షించుకోవాలి. పొగ తాగడం మానేయాలి. సరైన నిద్ర, వ్యాయామం ద్వారా సహజంగానే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కొల్లాజెన్ సప్లిమెంట్లు కొంతవరకు ప్రయోజనం ఇవ్వవచ్చు కానీ అవి అందరికీ అవసరం పడవని వీటిని వాడడం వల్ల జీర్ణ సమస్యలు, అలర్జీలు వంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి సప్లిమెంట్స్ ను ప్రారంభించే ముందు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చని వారు తెలియజేస్తున్నారు.

## మహిళలు తరచూ స్ట్రెంగ్త్ ట్రెయినింగ్ వ్యాయామాలు చేస్తే.. ఎన్నో లాభాలు..

చాలా మంది మహిళలు వ్యాయామం విషయంలో ప్రధానంగా కార్డియోపై ఎక్కువగా దృష్టి పెడతారు. త్వరగా బరువు తగ్గాలంటే కార్డియో మంచిదని, వెయిట్ ట్రైనింగ్ చేస్తే శరీరం స్థూలంగా కనిపిస్తుందని ఒక సాధారణ అపోహ చాలా మందిలో ఉంది. కానీ వాస్తవానికి స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మహిళలకు ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం కొవ్వు తగ్గించడమే కాకుండా శరీరాన్ని లోపల నుంచి బలపరుస్తుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయానికి వస్తే కార్డియో కంటే స్ట్రెంగ్త్ ట్రైనింగ్ కు ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. వయస్సు 20 నుంచి 60 ఏళ్లు, ఎంతైనా సరే.. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ తప్పనిసరి. జిమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఇది శరీరాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాల గురించి కూడా వారు తెలియజేస్తున్నారు. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ఎందుకు ముఖ్యమైనది, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### ఎముకలు బలంగా మారుతాయి..

స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ద్వారా కండరాలుపెరుగుతాయి. దీని వల్ల బేసల్ మెటాబాలిక్ రేట్ పెరుగుతుంది. అంటే విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఎక్కువ కాలరీలు ఖర్చవుతాయి. కార్డియో కేవలం వ్యాయామ సమయంలో మాత్రమే కాలరీలు బర్న్ చేస్తుంది. అలాగే మహిళల్లో వయస్సు పెరిగే కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత ఆస్టియోపొరోసిస్ ప్రమాదం పెరుగుతుంది. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ఎముకల సాంద్రతను పెంచి ఎముకల ప్రమాదాలను తగ్గిస్తుంది. రోజువారీ పనుల నుండి సరుకులు ఎత్తడం, పిల్లలతో ఆడడం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం పడుతుంది. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వల్ల ఈ పనులన్నింటినీ సులభంగా చేయగలుగుతారు. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ హార్మోన్ల స్థాయిలపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది ఎండార్ఫిన్స్ పెంచి, కార్టిసోల్ ను నియంత్రిస్తుంది. దీని వల్ల మానసిక స్థితి మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది. అలాగే బలమైన కండరాలు కీళ్లకు మద్దతును ఇస్తాయి. దీని వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది ,సమతుల్యత మెరుగుపడుతుంది.

### షుగర్ లెవల్స్ అదుపులో..

అలాగే స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా 35 సంవత్సరాల తర్వాత మహిళల్లో శారీరక సామర్థ్యం తగ్గడం ప్రారంభమవుతుంది. కానీ రెగ్యులర్ స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వల్ల శరీర బలం, స్వతంత్రత ఎక్కువ కాలం నిలుస్తాయి. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ఇలా అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా బరువులు ఎత్తడం వల్ల మహిళలు లావుగా కనిపించరని కూడా వారు చెబుతున్నారు.

# భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !



హైదరాబాద్,ఏప్రిల్28 రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూయజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన ప్రక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత

గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజసమైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యాయని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మహ్యా పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

# సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

### పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని



న్యూఢిల్లీ,ఏప్రిల్28 నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

## ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

### 14మంది మహిళల దుర్మరణం

జకార్తాన్యూఢిల్లీ,ఏప్రిల్28 ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు ప్రక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



హైదరాబాద్,ఏప్రిల్28 డాలర్ కాస్త బలపడడం, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వంటి కారణాలతో మంగళవారం బంగారం ధర తగ్గుదల నమోదు చేసింది. భౌగోళిక, అంతర్జాతీయ రాజకీయ కారణాలతో కాస్త హెచ్చుతగ్గులకు లోనవుతోంది. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గుదల నమోదు చేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,250గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.650 మేర తగ్గింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,150గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,400గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. కిలోకు 4 వేల రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా, బెంగళూరులో రూ.2.60 లక్షలుగా ఉంది.

# మిషన్ భగీరథ కార్మికులకు వేతన బకాయిలు

### ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆరోపణ

మెదక్,ఏప్రిల్28 మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం సరైనది కాదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. మంగళవారం చిలిపిచేడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనం ఇవ్వడం లేదని.. ఇచ్చే వేతనం కూడా 6 నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటం చేస్తామని తెలిపారు. కార్మికుల పనిగంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారు తెలిపారు. 4 కొత్త లేబర్ చట్టాల అమలు కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే అవుతుందని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మికచట్టాలను తొలగించడం సిగ్గు చేటు అని విమర్శించారు. దేశం మొత్తం కరోనాతో అతలాకుతలమవుతున్న సమయంలో (2019, 2020)లో నాలుగు కొత్త లేబర్ చట్టాలను తీసుకురావడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో సంపన్నులు పెరిగారని.. నిరంతరం కష్టపడుతున్న కార్మికులు మాత్రం రోడ్డున పడే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. దేశవ్యాప్తంగా మే 1 నుంచి 7వ తేదీ వరకు మేడే వార్షికోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

### అనవసర భయాందోళనలకు గురి కావద్దు

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,ఏప్రిల్28 రాష్ట్రనీలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.

## ఒకటో తేదీన జీతాలు రావడం లేదు

### ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల స్పష్టీకరణ

మహబూబాబాద్,ఏప్రిల్28 కాంగ్రెస్ ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రూనాయక్ పేర్కొన్నారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీలు 'అయ్యో సార్ మాకు ఒకటో తేదీన జీతాలు రావడంలేదు' అని ముక్తకంఠంతో ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డుతగిలారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. రామచంద్రూనాయక్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీ కలుగజేసుకొని 'సార్ మాకు మాత్రం జీతాలు రావడం లేదు' అని ప్రసంగానికి అడ్డుతగిలారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిలో జీతాలు పెంచాలనే అంశం ఉందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పగా.. 'సార్ మాకు పోయిన నెల జీతం రూ.13,650 ఇప్పటి వరకు రాలేదు' అని అంగన్‌వాడీలు గుసగుసలాడారు.

## కాలువలకు మరమ్మత్తులు

### తెలుగుగంగ ద్వారా కృష్ణాజలాలు నిలివివేత

చిత్తూరు,ఏప్రిల్28 తెలుగు గంగ ప్రాజెక్టు కింద చెన్నైకి సరఫరా చేస్తున్న కృష్ణా జలాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని కృష్ణానది నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని ఏపీ సరిహద్దు ప్రాంతమైన కండలేరులో నిల్వవుంచుతారు. అక్కడి నుండి తెలుగుగంగ కాలువ ద్వారా తిరువళ్లూరు జిల్లాలోని పూండి రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ప్రస్తుతం కండలేరు–పూండి మధ్య తెలుగుగంగ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మరమ్మతుల కారణంగా కృష్ణాజలాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. మరమ్మతులు ఈ నెలాఖరుకు పూర్తిచేశాక మే 1వ తేదీ నుంచి యథావిధిగా కృష్ణాజలాలను సరఫరా చేయనున్నట్లు ఏపీ అధికారులు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ తెలిపింది. ఇదిలాఉండగా, నగరవాసులదాహార్తిని తీరుస్తున్న పూండి, చెంబరంబాక్కం, పుళల్, షోళవరం, కన్నన్‌కోట, తేర్వైకండిగై రిజర్వాయర్లలో ప్రస్తుతం 7,966 మిలియన్ ఘనపుటడుగుల నీటిని నిల్వవుంచినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే రోజుకు నిల్వవుంచిన నీటిమట్టం కంటే 36 మిలియన్ ఘనపుటడుగులు తక్కువని, ఈ వేసవి సీజన్‌లో తాగునీటి కొరత ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

## డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

నేడు జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్28: మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరఫున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ మంజూరు కావడంతో బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఎపికి చెందిన ఓ ఎంపి కూడా దొరికినా స్టేషన్ బెయిల్‌తో బయటకు వచ్చారు.

# దూబే, ఫెరీరా విధ్వంసం..పంజాబ్ జైత్రయాత్రకు బ్రేక్..!

పంతొమ్మిదో సీజన్‌లో భారీ లక్ష్యాలను అలవోకగా ఛేదిస్తూ అజేయంగా దూసుకెళ్తున్న పంజాబ్ కింగ్స్‌కు షాకిచ్చింది రాజస్థాన్ రాయల్స్. ఆరు విజయాలతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతున్న పంజాబ్‌కు తొలి ఓటమి రుచి చూపించింది. 223 లక్ష్య ఛేదనలో యశస్వీ జైస్వాల్(51), వైభవ్ సూర్యవంశీ(43)లు మెరుపు ఆరంభమివ్వగా.. డొనొవాన్ ఫెరీరా(52 నాటౌట్), ఇంప్యాక్ట్ సబ్ శుభం దూబే(31 నాటౌట్)లు డెత్ ఓవర్లలో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆరో విజయంతో మూడో స్థానానికి దూసుకెళ్లింది రాజస్థాన్.

ఐపీఎల్-19లో పంజాబ్ కింగ్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తున్న పంజాబ్‌కు సొంత మైదానంలో రాజస్థాన్ రాయల్స్ ఊహించని పంచ్ ఇచ్చింది. ముల్లన్‌పూర్‌లో నిర్దేశించిన 223 పరుగుల ఛేదనను రాజస్థాన్ రాయల్స్ ధాటిగా మొదలెట్టింది. తొలి ఓవర్లోనే అర్ష్‌దీప్ సింగ్‌కు చుక్కలు చూపిస్తూ వైభవ్ సూర్యవంశీ(43) 6, 4, 4 బాదాడు. అనంతరం యాన్సెన్, ఫెర్గూసన్ ఓవర్లోనూ వైభవ్ విధ్వంసంతో 20 బంతుల్లోనే 51 పరుగులు చేసింది రాజస్థాన్. అర్ధ శతకానికి చేరువైన వైభవ్ ఆ తర్వాతి బంతికే అయ్యర్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్()ను చాహల్ ఔట్ చేసి రెండో వికెట్ అందించాడు. కాసేపు షాట్లతో అలరించిన యశస్వీ జైస్వాల్()ను సైతం వెనక్కి పంపిన చాహల్.. కెప్టెన్ రియాన్ పరాగ్()ను పెవిలియన్ చేర్చాడు. చాహల్ వేసిన 14వ ఓవర్లో తొలి రెండు బంతుల్ని 6, 4 గా మలిచిన పరాగ్ చివరి బంతికి ఔటయ్యాడు.





## దూబే, ఫెరీరా ధనాధన్

వెంట వెంటనే వికెట్లు పడినా ఇంప్యాక్ట్ సబ్‌గా వచ్చిన శుభమ్ దూబే(31 నాటౌట్) డొనొవాన్ ఫెరారా(52 నాటౌట్)లు అదరలేదు. గెలుపు బాధ్యత తీసుకున్న ఈ జోడీ పంజాబ్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంది. అర్ష్‌దీప్ వేసిన 18వ ఓవర్లో ఫెరీరా 6, 4.. చివరి బంతిని దూబే స్టాండ్స్‌లోకి పంపగా మ్యాచ్ రాజస్థాన్ వైపు మళ్లింది. 12 బంతుల్లో 18 రన్స్ అవసరమైన వేళ.. ఫెర్గూసన్ బౌలింగ్‌లో 4, 6 బాదిన ఫెరీరా పంజాబ్ ఓటమిని ఖాయం చేశాడు. యాన్సెన్ వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్‌తో అర్ధ శతకం సాధించిన ఫెరీరా.. రాజస్థాన్‌కు 6 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

## ప్రభ్‌సిమ్రన్, స్టోయినిస్ మెరుపులు

పంజాబ్ కింగ్స్ ముల్లన్‌పూర్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(59) ఎప్పటిలానే శుభారంభమివ్వగా.. కూపర్ కొన్నొల్లీ(30), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(30)లు దంచేశారు. డెత్ ఓవర్లలో మార్కస్ స్టోయినిస్(62 నాటౌట్) సిక్సర్ల మోతతో పంజాబ్ స్కోర్ 200 దాటింది. బ్రిజేశ్ శర్మ వేసిన చివరి ఓవర్లో 4, 6 , 6 తో అర్ధ శతకం సాధించిన స్టోయినిస్ చివరి రెండు బంతుల్నీ బౌండరీ దాటించాడు. దాంతో, పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది.

# కోహ్లీ మోస్ట్ ఎమోషనల్ మూమెంట్..

డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ దుమ్మురేపుతోంది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన ఆర్‌సీబీ.. 10 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడుతోంది. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన తరువాత విరాట్ కోహ్లీ తొలిసారి తన సొంత మైదానం ఢిల్లీలో ఆడనున్నాడు. తన కెరీర్‌లో తొలిసారిగా ఐపీఎల్ ట్రోఫీని అందుకున్నప్పుడు కోహ్లీ ఎలా ఉన్నాడో ఆర్‌సీబీ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా వెల్లడించాడు. జియోస్టార్ 'ది కృనాల్ పాండ్యా ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడుతూ.. ట్రోఫీకి అత్యంత అర్హుడు విరాట్ కోహ్లీ, ఆర్‌సీబీ అభిమానులు అని అన్నాడు. మొదటి సీజన్ నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీ టీమ్‌లో అంతర్భాగం అయయాడని.. ట్రోఫీ గెలిచినప్పుడు భావోద్వేగానికి గురికావడం చూడటం చాలా ప్రత్యేకమైనదని అన్నాడు. విరాట్ కోహ్లీ ఏడవడం చూడటం.. మీరు అభిమాని అయినా లేదా జట్టులో భాగమైనా.. ప్రతిఒక్కరికీ ఒక భావోద్వేగ క్షణం. చెన్నైతో ఆడి బస్సులో బయటకు వెళున్నప్పుడు ఆర్‌సీబీ ప్రజలకు ఎంతో ప్రేమ ఉందో చూశా.. ఆ రోజు నేను అభిమానుల కోసం మనం తప్పకుండా కప్ గెలవాలని చెప్పాను. నేను ఆ మాట అన్నందుకు.. ఫైనల్‌లో గెలిచి మేము కల నెరవేర్చగలిగినందుకు సంతోషంగా ఉంది. ఈ ట్రోఫీకి అందరికంటే ఎక్కువగా అభిమానులే అర్హులు..





అలాగే విరాట్ కూడా. విజేతగా నిలవడంతో భాగమై.. చిన్న విధంగానైనా నా వంతు సహకారం అందించినందుకు నేను కృతజ్ఞుడను. నాకు దేశం కోసం ఆడటమే ప్రథమం. కానీ 18 ఏళ్ల తర్వాత ఆర్‌సీబీ కోసం గెలవడం.. జట్టుకు చక్కగా సహకరిస్తూ నా అత్యుత్తమ సీజన్‌ను సొంతం చేసుకోవడం నా జీవితంలోని అత్యుత్తమ క్షణాలలో ఒకటిగా నిలుస్తుంది." అని కృనాల్ పాండ్యా చెప్పుకొచ్చాడు.కాల క్రమేణా తాను చాలా మారిపోయానని తన ఐపీఎల్ ప్రయాణం గురించి కృనాల్ పాండ్యా వివరించాడు. ఈ ప్రయాణంలో ముందుకు సాగుతున్నకొద్దీ.. ఎన్నో విషయాలు నేర్చుకుంటామన్నాడు. "నా విజయానికి చాలా వరకు నా తల్లిదండ్రులే కారణం. ఒక మనిషిగా నా వ్యక్తిత్వం మాత్రం మారలేదు. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. క్రికెట్ ఆడేందుకు ఇప్పటికీ అంతే ఉత్సాహంగా.. ఆసక్తిగా ఉంటాను. నేను ఎప్పుడూ కుటుంబానికి ప్రాధాన్యతనిస్తా.. నా కుటుంబాన్ని, పిల్లలను, నా జీవితంలో కీలక పాత్ర పోషించిన నా భార్యను ఎక్కువగా ప్రేమిస్తాను." అని కృనాల్ పాండ్యా అని చెప్పాడు. కృనాల్ పాండ్యా ఈ సీజన్‌లో 7 మ్యాచ్‌లలో 8 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా ఐపీఎల్ కెరీర్‌లో 149 మ్యాచ్‌లలో 101 వికెట్లు తీయడంతో పాటు.. 1792 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ మినీ వేలానికి ముందు కృనాల్ పాండ్యాను రూ. 5.75 కోట్లకు ఆర్‌సీబీ అట్టిపెట్టుకుంది.

# కోహ్లీ వల్లే ఈ వికెట్ల జాతర


### అర్‌సీబీ బౌలర్ భువనేశ్వర్ కుమార్

ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ తన విజయాల పరంపరను కొనసాగిస్తోంది. సోమవారం రాత్రి ఢిల్లీలో ఢిల్లీ కేపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ స్కోర్ ను అలవోకగా అందుకుంది. 81 బంతులు మిగిలి ఉండగానే దీన్ని ఛేదించింది. ఇది ఐపీఎల్ చరిత్రలోనే రెండో అతిపెద్ద విజయం. ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్ లల్లో ఆరింట్లో నెగ్గింది ఆర్సీబీ. మొత్తం 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ కేపిటల్స్ 16.3 ఓవర్లలో 75 పరుగులకు ఆలౌటైంది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్ ఒక్కడే టాప్ స్కోరర్. 33 బంతుల్లో 3 ఫోర్లతో 30 పరుగులు చేశాడు. అర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ (3/5), జోష్ హేజిల్‌వుడ్ (4/12) ఢిల్లీ క్యాపిటల్స్ పతనాన్ని శాసించారు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మ, రసిక్‌ధర్ సలామ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.అనంతరం ఆర్‌సీబీ 6.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ (15 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 23 నాటౌట్), దేవదత్ పడిక్కల్ (13 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 34 నాటౌట్) అజేయంగా నిలిచారు. జాకబ్ బెథెల్ 11 బంతుల్లో ఫోర్, రెండు సిక్స్‌లతో 20 పరుగులు చేశాడు. తన బౌలింగ్ పట్ల భువనేశ్వర్ కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. జట్టులో విరాట్ కోహ్లీ అనుభవం, అతను ఇచ్చిన విలువైన సూచనలు తనకు పనికొచ్చాయని చెప్పాడు. కోహ్లీ కేప్టెన్ గా లేకపోయినా అతని సలహాలు జట్టు ప్లానింగ్ లో గణనీయమైన మార్పును తీసుకొస్తున్నాయని తెలిపాడు. కోహ్లీ వంటి అనుభవజ్ఞుడి ఉనికి జట్టు వాతావరణం, మైదానంలో కీలక నిర్ణయాలపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాడు. విరాట్



కోహ్లీతో కమ్యూనికేషన్ చాలా ముఖ్యమని, బ్యాటింగ్‌లో గానీ, బౌలింగ్ లో గానీ అతని సలహాలు ఎంతో సహాయపడతాయని, అంత అనుభవం ఉన్న ఓ ప్లేయర్ జట్టులో ఉండటం ఓ గొప్ప అసెట్ భువి వివరించాడు. తన దృక్పథంలో కూడా మార్పును తీసుకొచ్చిన వ్యక్తిగా కోహ్లీని అభివర్ణించాడు భువనేశ్వర్ కుమార్. వ్యక్తిగత ప్రదర్శనల గురించి తాను పెద్దగా ఆలోచించనని, అందరూ సమష్టిగా ఆడితేనే జట్టు గెలుస్తుందని చెప్పాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి మిచెల్ స్టార్క్



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమై సగం మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త అందింది. ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఎట్టకేలకు తన ఫ్రాంచైజీతో చేరాడు. క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి నిరభ్యంతర పత్రం లభించడంతో స్టార్క్ ఢిల్లీ జట్టులో చేరినట్లు యాజమాన్యం ధృవీకరించింది. మెగా వేలంలో రూ. 11.75 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ స్టార్ బౌలర్ అందుబాటులోకి రావడం ఢిల్లీ బౌలింగ్ విభాగానికి కొండంత అండగా మారనుంది. మిచెల్ స్టార్క్ ఈ ఏడాది జనవరి చివరి వారం నుండి ఎటువంటి పోటీ క్రికెట్ ఆడలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన బిగ్ బాష్ లీగ్ లో సిడ్నీ సిక్సర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో ఆయన గాయపడ్డారు. బౌండరీ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో స్టార్క్ ఎడమ భుజం మరియు మోచేతికి తీవ్రమైన గాయమైంది. ఈ గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించడం ఆలస్యం కావడంతో, ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు ఆయన దూరం కావాల్సి వచ్చింది. ఇప్పటివరకు ఢిల్లీ ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో స్టార్క్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. సోమవారం రాత్రి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ అనంతరం ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ స్టార్క్ రాకపై స్పందించారు. "అవును, మిచెల్ స్టార్క్ జట్టుతో చేరారు. ఆయనకు మే 1వ తేదీ నుండి ఆడేందుకు ఎన్‌ఓసీ లభించింది. ప్రస్తుతానికి ఆయన వర్క్‌లోడ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ఆయన పూర్తిగా అందుబాటులోకి వచ్చిన వెంటనే తుది జట్టులోకి తీసుకుంటాం" అని అక్షర్ పేర్కొన్నారు. గత సీజన్‌లో 11 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీసి స్టార్క్ అద్భుతంగా రాణించారు. స్టార్క్ రాక వార్త ఒకవైపు సంతోషాన్ని కలిగిస్తున్నా, సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ ప్రదర్శన మాత్రం పీడకలలా మిగిలిపోయింది. ఆర్సీబీ బౌలర్ల ధాటికి ఢిల్లీ బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. పవర్‌ప్లేలోనే ఏకంగా ఆరు వికెట్లు కోల్పోయి 75 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని ఆర్సీబీ వికెట్ కోల్పోకుండా సునాయాసంగా ఛేదించింది. ఈ ఘోర ఓటమిపై అక్షర్ పటేల్ అసహనం వ్యక్తం చేశారు. "అసలేం జరిగిందో నాకిప్పటికీ అర్థం కావడం లేదు. క్రికెట్‌లో ప్రతిరోజూ కొత్త సవాళ్లు ఎదురవుతాయి. ఈ ఓటమిని మర్చిపోయి వచ్చే మ్యాచ్‌పై దృష్టి సారించాల్సి ఉంది" అని ఆయన అన్నారు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి పడిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, తన తదుపరి పోరులో మే 1వ తేదీన జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. అదే రోజున స్టార్క్ అందుబాటులోకి వస్తుండటంతో, రాజస్థాన్ పటిష్టమైన బ్యాటింగ్ ఆర్డర్‌ను స్టార్క్ ఏ మేరకు అడ్డుకుంటాడో చూడాలి

## శాంట్నర్ స్థానంలో కేశవ్ మహరాజ్

### ముంబయి జట్టులోకి రానున్న స్పిన్నర్



ఐపీఎల్ 2026లో ఆశించిన స్థాయిలో రాణించలేక పోతున్న ముంబయి ఇండియన్స్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఆ జట్టు ప్రధాన స్పిన్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ భుజం గాయం కారణంగా ఈ సీజన్ నుండి వైదొలిగారు. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో ఆయనకు ఈ గాయమైంది. శాంట్నర్ స్థానంలో దక్షిణాఫ్రికా వెటరన్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌ను ముంబయి జట్టులోకి తీసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన హోమ్ మ్యాచ్‌లో శాంట్నర్ ఫీల్డింగ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బౌండరీ వద్ద ఒక కఠినమైన క్యాచ్‌ను అందుకునే క్రమంలో ఆయన భుజానికి తీవ్రమైన గాయమైంది. అదే సమయంలో ఆయన తల కూడా బలంగా నేలకు తగిలింది. దీంతో ఆయనను మైదానం నుంచి వెలుపలికి తీసుకెళ్లాల్సి వచ్చింది. వాస్తవానికి అప్పటికే శాంట్నర్ తన 4 ఓవర్ల కోటాను పూర్తి చేసి, ఒక వికెట్ తీసి 44 పరుగులు సమర్పించుకున్నారు. శాంట్నర్ తలకు దెబ్బ తగలడంతో, నిబంధనల ప్రకారం శార్దూల్ ఠాకూర్‌ను కన్కషన్ సబ్‌స్టిట్యూట్‌గా జట్టులోకి తీసుకున్నారు. అయితే, ముంబయి అప్పటికే అల్లా గజన్ఫర్ స్థానంలో డానిష్ మలేవర్‌ను 'ఇంపాక్ట్ ప్లేయర్'గా ఉపయోగించుకుంది. 208 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో శార్దూల్ ఠాకూర్ 12 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఈ మ్యాచ్‌లో ముంబయి 103 పరుగుల భారీ తేడాతో ఓటమిని చవిచూసింది. శాంట్నర్‌ను గత కొంతకాలంగా భుజం గాయం వేధిస్తోంది. ఏప్రిల్ 4న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆయన బౌలింగ్ చేయని భుజానికి చిన్న గాయమైంది. దీనివల్ల ఏప్రిల్ 7న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ఆయన దూరమయ్యారు. ఏప్రిల్ 12న ఆర్సీబీతో మ్యాచ్‌లో పునరాగమనం చేసినప్పటికీ, ఏప్రిల్ 23న చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో అదే భుజానికి మళ్ళీ గాయం కావడంతో ఈసారి టోర్నీ నుంచే తప్పుకోవాల్సి వచ్చింది. శాంట్నర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు ముంబయి మేనేజ్‌మెంట్ దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌ను ఎంపిక చేసింది. రూ. 75 లక్షల కనీస ధరకు ఆయనను ఒప్పందం చేసుకున్నారు. మహరాజ్ గతంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడారు. ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కావడంతో శాంట్నర్ లోటును ఆయన కొంతవరకు భర్తీ చేస్తారని ముంబయి ఆశిస్తోంది. వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో దిగువన ఉన్న ముంబయికి శాంట్నర్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు దూరం కావడం పెద్ద మైనస్. మరి కొత్తగా వచ్చిన కేశవ్ మహరాజ్ ముంబయి రాతను మారుస్తారో లేదో చూడాలి.

## లుక్ టెస్ట్ పూర్తయ్యింది..


### చిరు -బాబీ కాంబినేషన్‌లో మూవీ



అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి – బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.

## వరుస సినిమాలతో బాలయ్య బిజీ

### కొరటాల శివతో తదుపరి మూవీ అంటూ ప్రచారం



నందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. సమాంతరంగా ఈ రెండు చిత్రాల షూటింగ్ జరపనున్నారు. వేసవి పూర్తి కాగానే ఈ రెండు చిత్రాల కోసం డేట్స్ కేటాయించారు బాలకృష్ణ. రెండు సినిమాల్లో ఒకటి సంక్రాంతికి వస్తే, మరోటి ఎప్పుడు వస్తుందనే అనుమానం కలుగక మానదు. రెండు సినిమాలు వచ్చే సంవత్సరమే వెలుగు చూస్తాయని వినిపిస్తోంది. అయితే ఈ యేడాది బాలయ్య సినిమా లేనట్టేనా అని అభిమానులు నిరాశ చెందుతున్నారు. నిజానికి బాలయ్య–గోపీచంద్ మలినేని చిత్రాన్ని ఈ యేడాదే దసరా కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కథలో మార్పులు జరగడం, క్యాస్టింగ్ లోనూ ఛేంజెస్ చోటు చేసుకోవడంతో బాలయ్య–గోపీచంద్ మలినేని మూవీ సంక్రాంతికి షిఫ్ట్ అయింది. మరి బాలయ్య – కొరటాల శివ మూవీ ఎప్పుడు ఎలా ప్రేక్షకులను పలకరిస్తుందో చూడాలి.



# మా ఇంటి బంగారం ప్రమోషన్స్





### ఇంకా మొదలు పెట్టని నటి సమంత

ఈ మధ్య కాలంలో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టంగా మారింది. ఒకప్పుడు స్టార్ హీరో, స్టార్ హీరోయిన్ సినిమా వస్తోంది అంటే చాలు.. అది ఎలా ఉన్నా కూడా ఫ్యాన్స్ హిట్ చేసేవారు. కానీ, ఇప్పటి జనరేషన్ అలా కాదు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే కంటెంట్ ఉంటేనే హిట్ చేస్తున్నారు. కంటెంట్ తో పాటు ప్రమోషన్స్ ని కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే ఈ మధ్య స్టార్ హీరోలు సైతం సరికొత్తగా ప్రచారాలు చేస్తూ తమ సినిమాను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. అయితే తాజాగా స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్ళలేక పోయారు అని టాక్ నడుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా.. ఇంకోపక్క హీరోయిన్ గా చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం. ఓ బేబీ లాంటి హిట్ తరువాత సామ్– నందినిరెడ్డి కాంబోలోవస్తోన్న చిత్రం కావడంతో ఓ రేంజ్ లో బజ్ ఉంటుంది అనుకున్నారు. అయితే సామ్ మాత్రం ప్రమోషన్స్ చేయడంలో విఫలమయ్యారు అని చెప్పొచ్చు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి ఒక్క ప్రమోషన్ ఇంటర్వ్యూ తప్ప ఇంకేమి రాలేదు. వెన్నెల కిషోర్ – సామ్ ఇంటర్వ్యూ రిలీజ్ అయినా కూడా అదేమీ అంతగా ఆసక్తి రేకెత్తించలేదు అని టాక్. అందుకనే ప్రేక్షకులు సైతం మా ఇంటి బంగారం సినిమాను పట్టించుకోవడం లేదని అంటున్నారు. మరి ఇప్పటికైనా సామ్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించకపోతే సినిమాపై ఆశలు వదులుకోవాల్సిందే అని పలువురు చెప్పుకొస్తున్నారు.



# మైఖేల్ మూవీ వసూళ్ల సునామీ

దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక బయోపిక్ 'మైఖేల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.2000 కోట్లు మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.




# పండుగాడి జర్నీకి 20 ఏళ్లు







### పోకిరీ విడుదలై సరిగ్గా రెండు దశాబ్దాలు

తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిం చి, బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన 'పోకిరి' చిత్రం సరిగ్గా 20 వసంతాలను పూర్తి చేసుకుంది. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం ఇదే రోజున 2006 ఏప్రిల్ 28న విడుదలైన ఈ సినిమా, అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా బాక్సాఫీస్ లెక్కలను పూర్తిగా మార్చివేసింది. ఈ చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబును మాస్ ప్రేక్షకులకు అత్యంత చేరువ చేయడమే కాకుండా, ఆయనను తిరుగులేని పవర్‌హౌస్‌గా నిలబెట్టింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మార్క్ మేకింగ్, పదునైన సంభాషణలు మరియు మహేష్ బాబు అల్ట్రా మోడ్రన్ లుక్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ చేశాయి. దాదాపు రూ.12 కోట్ల పరిమిత బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఏకంగా రూ.66 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అప్పట్లో 'ఇండస్ట్రీ హిట్'గా రికార్డు సృష్టించింది. కేవలం వసూళ్ల పరంగానే కాకుండా, సాంకేతికంగానూ ఈ చిత్రం సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ముఖ్యంగా మణిశర్మ అందించిన అద్భుతమైన సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి థియేటర్లో వైబ్రేషన్స్ పుట్టించాయి. హీరోయిన్ ఇలియానాకు ఈ సినిమా ఓవర్ నైట్ స్టార్‌డమ్ తీసుకురాగా, విలన్‌గా ప్రకాష్ రాజ్ నటన సినిమాకు ప్రాణం పోసింది. సినిమా ప్రథమార్ధం అంతా పండుగాడు అనే ఒక సాధారణ లోకల్ రౌడీగా కనిపించిన మహేష్ బాబు, క్లైమాక్స్ వచ్చేసరికి కృష్ణ మనోహర్ అనే అండర్ కవర్ ఐపీఎస్ ఆఫీసర్ అని రివీల్ అయ్యే సీన్ ప్రేక్షకులకు ఊహించని థ్రిల్ ఇచ్చింది. ఈ ఒక్క ట్విస్ట్ అప్పట్లో థియేటర్లలో సంచలనం సృష్టించడమే కాకుండా, సినిమాను మళ్ళీ మళ్ళీ చూసేలా ప్రేక్షకులను ప్రోత్సహించింది. 'ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు', 'ఒకసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' వంటి డైలాగులు నేటికీ తెలుగు ప్రేక్షకుల నాలుకలపై నానుతూనే ఉన్నాయి. ఈ సినిమా క్రేజ్ కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాకుండా, తమిళంలో విజయ్ హీరోగా, హిందీలో సల్మాన్ ఖాన్ హీరోగా, కన్నడలో దర్శన్ హీరోగా రీమేక్ అయ్యి అక్కడ కూడా ఘనవిజయాలను అందుకుంది. 'పోకిరి' 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహేష్ బాబు అభిమానులు సోషల్ మీడియాలో భారీ ఎత్తున వేడుకలు జరుపుకుంటున్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609